మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట






జనరిక్ మందుల దుకాణం

## జనరిక్ మందుల పేరు..
# బ్రాండ్ మందుల జోరు..!

- రెడ్ క్రాస్ మెడికల్‌లో అక్రమ వసూల్
- అమాయక ప్రజలు అంటే వారికి లెక్కలేదు...!!
- అడిగేవారు లేకపోతే.. నిలువు దోపిడీ..
- పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పరిస్థితి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఆస్పత్రికి నిత్యం వేల సంఖ్యలో చికిత్స కోసం అవుట్ పేషెంట్స్ వస్తుంటారు. ఆసుపత్రికి వచ్చే సామాన్య ప్రజలు.. వారందరూ మారుమూల గ్రామాల నుంచి వచ్చే వారే.. అయితే జిల్లా ఆస్పత్రి ఆవరణంలో ఉన్న రెడ్ క్రాస్ మెడికల్ షాప్ నిర్వాహకులు సామాన్య ప్రజలు అమాయకత్వంతో ఆటలాడుకుంటున్నారు. దశాబ్ద కాలంగా కొనసాగుతున్న రెడ్ క్రాస్ మెడికల్ షాప్ కు గతంలో మంచి పేరు ఉండేది. కానీ ఇటీవల కాలంలో జనరిక్ మందులను మాత్రమే వినియోగించాల్సిన షాపులో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది తీరుపై రోజు రోజు విభిన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధిక ధరలతో అక్రమ వసూలు....**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు జనరిక్ మందులు తక్కువ మోతాదులో సరఫరా చేయాలనా ఉద్దేశంతో.. జనరిక్ మందులను స్వచ్ఛంద సంస్థల నిర్వహణ ద్వారా అమ్మకాలు -మిగతా4లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## మీ సమస్యల
# పరిష్కారం బాధ్యత నాది

- విశ్రాంత ఉద్యోగులు వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోండి
- నా వంతుగా ఐదు లక్షలు ఇస్తున్నా
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వం దృష్టికి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను తీసుకుపోయి పరిష్కరిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని ఆల్మాస్ ఫంక్షన్ హాలు లో జరిగిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం మహా వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో మీ పాత్ర చాలా ప్రధానమైనదని, నిజమైన ఉద్యమకారులు మేరే అని ఆయన చెప్పారు. నాడు అధికార పీఠం ఎక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం మీ సమస్యలను, డిమాండ్ లను పరిష్కారం చూపకపోగా మీపైన అక్రమ కేసులు పెట్టింది అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా మీతోడు నిలబడి కొట్లాడుతానని, మీ సమస్యలు పరిష్కారించే వరకు విశ్రమించను అని ఆయన హామి ఇచ్చారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన విశ్రాంత ఉద్యోగులకు సూచించారు. అందుకు తన వంతుగా 5 లక్షల రూపాయలు వెల్ఫేర్ ఫండ్ కు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ -మిగతా4లో..

## వీర వనిత చాకలి ఐలమ్మ



ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, నాయకులు

**ఘన నివాళ్ళర్పించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్**

**మహబూబ్‌నగర్ , సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని మహబూబ్‌గర్ కలెక్టర్ విజయేంద్ర బోయి కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్‌లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, సంజీవి ముదిరాజ్ తదితరులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆదాయ వనరులపై
# దృష్టి సారించాలి




మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

- సంస్థలు స్వయం సమృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి
- రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజ్యయ్య
- ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా వినూత్న ఆలోచనలు, పద్ధతులతో స్థానిక సంస్థలు చిత్త శుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘంచైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. కేంద్ర,రాష్ట్రాల నుండి వచ్చిన గ్రాంట్‌లతో పాటు అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఏం. రమేష్, సంకిపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్‌జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి,నాగర్ కర్నూల్ కలెక్టర్ బధావత్ సంతోష్,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,గద్వాల కలెక్టర్ బి.ఎం సంతోష్,నారాయణ పేట అదనపు కలెక్టర్ రెవెన్యూలు జిల్లాలవారీగా ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్‌కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదలైన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘంచైర్మన్ సిరిసిల్ల రాజయ్య



మాట్లాడుతున్న చిన్నారెడ్డి

మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటగా రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు స్వయం పాలన సంస్థలు అని, స్థానిక సంస్థలు పరిపుష్టం చెంది ప్రజలకు సమర్ధంగా వసతులు,సేవలు కల్పించాలని,ఇందుకు స్థానిక సంస్థల అధికారులు మంచి అవకాశంగా బావించి అంకిత భావంతో సేవలు అందించాలని కోరారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఆదర్శంగా రూపొందాలని సూచించారు. ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణలో మధ్య ప్రదేశ్ ఇండోర్‌లో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులు ఫైనాన్స్ కమిషన్ అధ్యయనం చేస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీలు తడి,పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి మహిళా సంఘాల ద్వారా విక్రయించ వచ్చని,తద్వారా ఆదాయంతోపాటు, భూ సారం తగ్గుతుందన్నారు. చికెన్ వ్యర్థాలు మూడు, నాలుగు పంచాయతీలు కలిపి క్లస్టర్ లాగా టెండర్ వేసి వచ్చిన ఆదాయంను జనాభా ఆధారంగా పంచు కోవచ్చని తెలిపారు. సోలార్ ఎనర్జీ ద్వారా కూడా ఖర్చు తగ్గించవచ్చని అన్నారు.ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సి న చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. కొత్త గ్రామ పంచాయతీలుగా - మిగతా4లో..

## పిడుగుపాటుకు
# ముగ్గురు మృతి
## నలుగురుకి గాయాలు

**అయిజ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని భూంపురం గ్రామంలో బుధవారం పొలంలో సీడ్ పత్తి క్రాసింగ్ పని చేసుకుంటుండగా ఆకస్మికంగా వచ్చిన వర్షంలో పిడుగు పాటుకు ఇద్దరు మహిళలు.. ఒక యువకుడు మొత్తం ముగ్గురు మృతి చెందారు. నలుగురు కీ తీవ్ర గాయాలు కాగా గాయపడిన వారిని చికిత్స కోసం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. భూంపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ (22) సర్వేస్ (20) పులికల్ గ్రామానికి చెందిసౌభాగ్య (45) మృతి చెందిన వారిలోఉన్నారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే రైతు పొలంలో సీడ్ పత్తి చేనులో పనిచేస్తున్న మొత్తం ఏడుగురు కూలీలు వర్షం రావడంతో పొలంలో ఉన్న వేపచెట్టు కిందకి వెళ్లారని ఆ చెట్టుపై ఆకస్మికంగా పిడుగు పడటంతో ఏడుగురు అక్కడికక్కడే కుప్పకూలారని తెలిపారు వారిని హుటాహుటిన ఐజ పట్టణంలోని ఓ ఆసుపత్రి తరలించగా అప్పటికే ముగ్గురు మృతి చెందారని నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ఆకస్మికంగా ఈ ఘటన జరగడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.



మృతి చెందిన పార్వతమ్మ



మృతి చెందిన సర్వేస్



మృతి చెందిన సౌభాగ్య


వార్త
7 తరగతులు
3 ఉపాధ్యాయులు

వార్త పత్రికలో ప్రచురితమైన కథనం

వార్త కథనానికి స్పందన

## పాఠశాలకు
# పంతులొచ్చారు..

**మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు టీచర్ల కేటాయింపు**

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు**

**మాగనూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ఈనెల 8న వార్త దినపత్రికలో ప్రచురితమైన ఏడు తరగతులు...ముగ్గురు ఉపాధ్యాయులు అనే శీర్షికన వెలువడిన కథనానికి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మాగనూర్ మండలంలోని వర్కుర్, మందిపల్లి యుపిఎస్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి, డిఇఓ ఆదేశాలతో వర్కుర్ పాఠశాలకు ఇద్దరు, మందిపల్లి పాఠశాలకు ఇద్దరు టీచర్లను కేటాయించినట్లు మండల విద్యాధికారి మురళీధర్ రెడ్డి మంగళవారం తెలిపారు. కొత్త ఉపాధ్యాయులు రావడంతో విద్యాబోధన మరింత మెరుగయ్యి విద్యార్థులకు మేలు జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# మిమ్మల్ని నిలబెట్టేది చదువే..

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ప్రభుత్వ జూనియర్ కళాశాల
- విద్యార్థులకు ఎప్సెట్,నీట్ ఎంట్రెన్స్ శిక్షణ అట్టహాసంగా ప్రారంభమైన పయనీర్ కార్యక్రమం
- 100% అటెండెన్స్ ఉన్న విద్యార్థులకు రూ.10116ల నగదు ప్రకటించిన
- రిషి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టేది కేవలం చదువు ఒక్కటే మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పయనీర్ ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కాబోతున్న మీ భవిష్యత్తు గురించి నేను నిరంతరము ఆలోచన చేస్తున్నానన్నారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ శిక్షణ తరగతులను సొంత నిధులతో నిర్వహిస్తున్నామని, గత విద్యాసంవత్సరం పయనీర్ కార్యక్రమంలో అద్భుతమైన ఫలితాలు విద్యార్థులు సాధించారని, 200 మంది విద్యార్థులు శిక్షణ తీసుకొనగా, 116 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి వివిధ ప్రొఫేషనల్ కోర్సుల్లో చేరారని , ఈ విద్యా సంవత్సరం వంద శాతం ఉత్తమ ర్యాంకులను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడ పుట్టిన బిడ్డలు ఇక్కడనే చదువుకోవాలి అని మీకోసం అగ్రికల్చర్ కళాశాల, బి ఫార్మసీ, డి ఫార్మసీ కళాశాల ఇంకో పాలిటెక్నిక్ కళాశాలను మహబూబ్ నగర్ కు తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న నాలుగు ఐదు సంవత్సరాల కాలంలో సుమారు మన మహబూబ్ నగర్ నుంచే 10 వేల మంది ఇంజనీర్లు తయారు కాబోతున్నారని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మహబూబ్ నగర్ చుట్టూ అనేక పరిశ్రమలు తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కృషి చేస్తున్నామని తెలిపారు. పయనీర్ కార్యక్రమంలో వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులకు 10,116/ రూపాయల నగదును ఇస్తానని రిషి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిజె బెనహర్, డిఇఇ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, ప్రభుత్వ ఎంవిఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భీం రెడ్డి, ఒకేషనల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ జంగయ్య, రిషి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటయ్య, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్షంలోనూ రైతన్నకు తప్పని యూరియా కష్టాలు



ఆత్మకూర్‌లో యూరియా కోసం వర్షంలోనే క్యూ లైన్ లో నిలబడిన రైతులు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ ఆవరణలో బుధవారం రోజు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు యూరియా కోసం క్యూలైన్లో నిలబడడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. గత నెల రోజులుగా ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ మరియు రామన్పాడు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఆయకట్టు రైతాంగానికి యూరియా కొరత ఉన్న నేపథ్యంలో ప్రతినిత్యం రైతులు దినదిన ఘనంగా యూరియా కోసం పడరాన్ని పాట్లు పడుతున్నారు. గత ఆదివారం రోజు ఆత్మకూరు వ్యవసాయ సహకార పరపతి సంఘానికి కేవలం 300 బస్తాల యూరియా మాత్రమే సరఫరా చేయడంతో రెండు రోజులకు ముందుగానే టోకెన్లు పొందిన రైతులు సోమవారం రోజు యూరియాను తీసుకెళ్లారు. అనంతరం మంగళవారం పెద్ద ఎత్తున యూరయ్య రానుందని సహకార సంఘ అధికారులు రైతులకు చెప్పడంతో బుధవారం పెద్ద ఎత్తున పిఎసిఎస్ కార్యాలయానికి రైతుల తరలివచ్చారు కేవలం 300 బస్తాల యూరియా మాత్రమే కార్యాలయానికి చేరుకోవడంతో రైతులు క్యూ లైన్ లో నిలబడ్డ సమయంలో పెద్ద ఎత్తున వర్షం కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండానే యూరియా కోసం రైతులు లైన్లో నిలబడడం విశేషం.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి యూరియా కొరతను తీర్చాలని లేనిపక్షంలో తమ పంటలు చేతికందకుండా పోవడమే కాకుండా ఆర్థిక నష్టాలకు గురికావాల్సి వస్తుందని ఆయా గ్రామాలకు చెందిన పలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...



యూరియా కోసం క్యూలైన్లో మనుషులకు బదులు రాళ్ల వరస ఉంచిన రైతులు

**యూరియా కోసం క్యూలైన్లో మనుషులకు బదులు రాళ్ల వరస..**

**బాలానగర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని వ్యవసాయ పరపతి సహకార కేంద్రం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. యూరియా లేకపోవడంతో రేపటికి లైన్ లో ఉన్నామని తెలియజేయడానికి, పేపర్ పై రైతుపేరు,గ్రామం,సంచుల సంఖ్య రాసి రాళ్లను వరుసలో పెట్టారు. అటుగా వెళ్తున్న వాహనాదారులు, బాటసారులు రాళ్ల క్యూ లైన్ చూసి అవాక్కయ్యారు. ఇదేమని రైతులను అడిగితే, యూరియా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈరోజు యూరియా లేదు కాబట్టి రేపు వచ్చేవరకు చాలామంది లైన్‌లో నిలబడతారని, అందుకే పేపర్ పై రాసి రాళ్ల వరుసను పెట్టామన్నారు. ఉన్నత అధికారులు స్పందించి పంటలకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరారు.

**యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు**

**ఇదేం పాలన.... ఇదేం పాలన అంటూ రైతులు నినాదాలు**

**ధన్వాడ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలో ఆరుగాలం కష్టంచిన్న రైతన్నకు యూరియా తిప్పలు తప్పడం లేదు.గత కొన్ని రోజుల నుంచి రైతులు యూరియా బస్తాల కోసం సింగల్ విండో కార్యాలయం ఎరువుల దుకాణాలకు చెప్పులు అరిగేలా తిరుగుతున్న యూరియా మాత్రం అందడం లేదు ..ఆయా గ్రామాలకు చెందిన రైతులు తెల్లవారుజామున మూడు గంటలకే యూరియా బస్సుల కోసం క్యూ లైన్ లో నిలబడడం లేదా చెప్పులను లైన్లో పెట్టడం జరుగుతుంది అయితే ధన్వాడ సింగిల్ విండో కార్యాలయం కు యూరియా బస్తాల కోసం రైతులు బుధవారం తెల్లవారుజామున కార్యాలయానికి చేరుకున్నారు కానీ కార్యాలయంలో యూరియా బస్తాలు లేవని తెలియడంతో విసుకు చెందిన రైతులు ధన్వాడ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు యూరియా అందించాలని... ఇదేం పాలన.... ఇదేం పాలన అంటూ రైతులు రాస్తారోకోలో నినాదాలు చేశారు. యూరియా అందించాలంటూ డిమాండ్ చేశారు. యూరియా కోసం వారం రోజుల క్రితమే టోకెన్లు తీసుకున్న ఇప్పటికి యూరియా ఇవ్వడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. టోకెన్లు తీసుకున్న రైతులతో పాటు మళ్లీ కొత్తగా టోకెన్లు తీసుకున్న రైతులందరూ కలిసి ధన్వాడ రోడ్డుపై బైఠాయింపు జరిపి ప్రభుత్వానికి పాలకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు అరగంట పాటు రోడ్డుపై బైఠాయింపు జరపడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు ఆందోళన చేస్తున్న రైతులను పోలీసులు సముదాయించి రాస్తారోకో విరమింప చేశారు.. ధన్వాడ సింగల్ విండో కార్యాలయం నుంచి అక్రమంగా యూరియాను తరలిస్తున్నారు అంటూ పెద్ద పెద్ద నాయకుల ఇంట్లో యూరియా ఎలా ఉందంటూ రైతులు ప్రశ్నించారు. రైతుల గురించి పట్టించుకోని ప్రభుత్వం ఎందుకు అంటూ నిలదీశారు. పాలకులు ఎక్కడున్నారు,ఇప్పుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించరా అంటూ రైతులు వాపోయారు.



ధన్వాడలో రాస్తారోకో చేస్తున్న రైతులు



ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## చాకలి ఐలమ్మకు
# నివాళులర్పించిన ఎమ్మెల్యే

**గద్వాలటౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ గారు అని కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి. వేణుగోపాల, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నాయకులు గోవిందు , రిజ్వాన్, సుదర్శన్, నాగులు యాదవ్,గంట రమేష్, నాగేంద్ర యాదవ్, కిరణ్ ,శంకర్ , సంగాల నర్సింహులు, కొత్త గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి ఆలయానికి

## పడిపూజ సామగ్రి విరాళం

**పెబ్బేరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సంవత్సరం చివరి బ్యాచ్‌గా ఉన్న కె.హనుమంత్ రెడ్డి గురుస్వామి, జి.బాలవర్ధన్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల ఇరుముడి కార్యక్రమానికి మిగులు బాటుగా ఉన్న రూ. 60,000/లతో. రూ.10,000లు సుంకులమ్మ దేవాలయానికి విరాళాలుగా మిగతా రూ. 50,000లతో పాటు అదునపుగా హనుమంత్ రెడ్డి గురుస్వామి రూ.5000లు కలిపి మొత్తం 55,000 రూపాయలు గల పడిపూజ సామా గ్రిని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ (గురుస్వామి), శ్రీనివాస్ గౌడ్, పున్న శ్రీనివాసులు, ధరూర్ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు గోవర్ధనా చారి, బుజ్జి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పడిపూజ సామగ్రి విరాళం అందజేస్తున్న దృశ్యం

## నేడు పాస్టర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పాస్టర్లతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందనీ జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశం ఈ నెల 11న గురువారం ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. క్రైస్తవ సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చించబడతాయని, జిల్లాలోని పాస్టర్లు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత తెలియజేశారు.

## విశ్వ భారతి పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

**ముసాపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** జిల్లాలో మహబూబ్‌నగర్ జోన్ లో ఉన్నటువంటి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రభుత్వం కేటాయించిన అతి తక్కువ సీట్లకు గాను జిల్లావ్యాప్తంగా కొన్ని వేల మంది విద్యార్థులు పోటీ పరిక్షలో పాల్గొన్నారు. 2024, 2025 సంవత్సరం నవోదయలో జరిగినటువంటి ప్రవేశ పరీక్షలో మూసాపేట మండలం జానంపేట గ్రామంలో ఉన్నటువంటి విశ్వభారతి పాఠశాల విద్యార్థి వేముల గ్రామానికి చెందిన టి. విఘ్నేష్ సత్తా చాటారు. ఆరవ తరగతి నవోదయ పాఠశాల మహబూబ్‌నగర్ నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై శివకుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల అధ్యాపకులు, వారి తల్లిదండ్రులు అభినందించారు.

## వన మహోత్సవంలో పాల్గొన్న డిఆర్‌డిఓ పిడి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా డిఆర్డిఓ పిడి ఓబులేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో హరితహారం కార్యక్రమం ఏ విధంగా జరిగింది, భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ పరిధిలో ఉన్న ప్రకృతి వనాన్ని పరిశీలించారు. హరితహారం కార్యక్రమం మండలంలో విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడితోపాటు ఈజిఎస్ ఎపిఓ పర్వతాలు, టెక్నికల్ అసిస్టెంట్ జి. కుర్మరెడ్డి, సింగోటం, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల చెక్కును అందజేసిన ఈవో, చైర్మన్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర చార్యులు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం గ్రాట్యూటీ కింద రెండు లక్షల రూపాయల చెక్కును ఆయన సతీమణి వనజమ్మకు బుధవారం దేవస్థాన ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈవో మదినేశ్వర్ రెడ్డి, చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు అందజేశారు. అదేవిధంగా ప్రధాన అర్చకులు మరణించడంతో ఆయన కుమారుడికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి ఆలయ అర్చకునిగా నియామక పత్రాన్ని ఈవో, దేవస్థాన చైర్మన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, భారతమ్మ, నాగరాజు తదితరులు ఉన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**బిజినేపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2026,27 విద్యాసంవత్సరం 9, 11వ తరగతులలో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8,10 తరగతి చదువుతూ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు అన్నారు. ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఆన్లైన్ ద్వారా సూచించిన నియమ నిబంధన ప్రకారం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 07.02.2026 (శనివారం)న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఓటరు తుది జాబితా విడుదల

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** జడ్పిటిసి, ఎంపిటిసి లకు చెందిన తుది ఓటరు జాబితాను మండల పరిషత్ అధికారులు బుధవారం విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితా పై అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించి వారి అభ్యంతరాలను స్వీకరించి తుది ఓటరు జాబితాను నోటీసు బోర్డుపై ఉంచడం జరిగిందని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా మండల ప్రాదేశిత పోలింగ్ స్టేషన్ ల వారీగా ఓటర్ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని ఆయా గ్రామ పంచాయతీలో నోటీసు బోర్డుపై తుది ఓటరు జాబితాను అంటించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ అనిల్ కుమార్, సూపరింటెండెంట్ మోసిన్ ,కంప్యూటర్ ఆపరేటర్ రఘు తదితరులు ఉన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**అలంపూర్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** అలంపూర్లో శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవముల ఆహ్వాన పత్రిక, కరపత్రములు గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ శాసనసభ్యులు విజయుడు విచ్చేసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ కామ ధర్మ ధర్మకర్తలు ఆలయ చైర్మన్ కార్యాలయం నందు ఆహ్వాన పత్రికలు కరపత్రాలు గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి నాగేశ్వర్రెడ్డి ధర్మకర్తను జగదీశ్వర్ గౌడ్ గోపాల్ జి వెంకటేశ్వర్లు విశ్వనాథరెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కలెక్టరేట్, తహసిల్దార్ కార్యాలయాల లో ఐలమ్మ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఆమె జయంతి, వర్ధంతులను గ్రామపంచాయతీలలో కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సుబ్బారావు, శ్రీనివాసులు, భాను తేజ, నందకిషోర్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మిస్తే, ఉపాధి కోల్పోతాం

**బాలానగర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని గుండేడు, వనమోని గూడ, గౌతాపూర్, చిన్న రేవల్లి, పెద్ద రేవల్లి గ్రామాల మీదుగా ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి అధికారులు ఇటీవలే ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఈనెల 15వ తేదీ వరకు రైతుల అభ్యంతరాలు తెలియజేయుటకు అధికారులు గడువు పెట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల భూ నిర్వాసితులు తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న తమకు ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణంతో ఉపాధి కోల్పోతామన్నారు. తమ భాగానికి వచ్చే ఎకరం, రెండు ఎకరాల పొలం రోడ్డు నిర్మాణంలో పోతే భవిష్యత్తు తరాలకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందన్నారు. ఒకవేళ రోడ్డును నిర్మిస్తే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. ఉన్నతాధికారులు స్పందించి, ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్ల పరిధిలో పాత అలైన్మెంట్ ప్రకారం ఆర్ఆర్ఆర్ రోడ్డు వేసి తమకు న్యాయం చేయాలని కోరారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం



నివాళ్ళు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



మహబూబ్‌నగర్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**గద్వాలటౌన్, సెప్టెంబర్10 , ప్రభాతవార్త:** వీరనారి చాకలి ఐలమ్మ భూమి, భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో చూపిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ భూపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ**

**మహబూబ్‌నగర్ సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, తెలంగాణ ఉద్యమకారిణి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ కుల సంఘ నాయకులు మరియు పెద్దలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రజక సంఘం మహబూబ్ నగర్ అధ్యక్షుడు దుర్గేష్, తెలంగాణ ప్రవేట్ ఉద్యోగ సంఘాల మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఉస్కెల వెంకట్ రాములు, రాష్ట్ర కార్యదర్శి టంకరి శివప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతికి ఘనమైన నివాళి**

**పెబ్బేరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన వీర వనితలో అగ్నికణంగా చిట్యాల చాకలి ఐలమ్మగా చరిత్ర సృష్టించారు. 10 సెప్టెంబర్ చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పెబ్బేరు పట్టణ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణా చరిత్రలో రైతాంగ పోరాటం చెప్పుకుంటే, అందులో అజరామరమైన పేరు చిట్యాల ఐలమ్మది. సాధారణ కూలీ పనులకు వెళ్తూ, బట్టలు శుభ్రం చేసే కుల వృత్తి కుటుంబంలో పుట్టినా, తన ధైర్యసాహసాలతో అన్యాయానికి, అక్రమార్కులకు ఎదురు నిలిచి, చరిత్రలో వీర నారిగా, చిట్యాల చాకలిఐలమ్మ నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకటరాములయాదవ్, రజకసంఘం నాయకులు నరసింహ, సూరయ్య, శ్రీనివాసులు, జయన్న, కాంగ్రెస్‌నాయకులు సురేందర్ గౌడ్, పురు రమణ, యుగంధర్ రెడ్డి, రణధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వనపర్తి జిల్లా రజక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి కృష్ణయ్య, ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.

**ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుక**

**బిజినేపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు వడ్డేమాన్ పాలెం గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి , బడుగు బలహీన వర్గాల సంఘాల నాయకులు, రజక సంఘం నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షి ంచడానికి బందూకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలిఐలమ్మదని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పులేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సురభి మహేష్ రావు, లావణ్య నాగరాజ్, రేముద్దుల రమేష్, జగదీష్, శ్రీనివాస్, యాదగిరి, రాజేందర్ గౌడ్, దాసర్ల వెంకటస్వామి, మహేందర్, శ్రీకాంత్, సత్యశీల సాగర్, ఖదీర్, ఖాజా, శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**ఖిల్లా గణపురం. సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ వీరనారి 40వ వర్ధంతి వేడుకలు బుధవారం జిల్లా రజక సంఘం అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిట్యాల చాకలి ఐలమ్మ త్యాగాలు మరువలేనివని ఆమె ధైర్యం మహిళలకు ఆదర్శమని భూ పోరాటంలో పెత్తందారుల నుండి పేద రైతులకు 10 లక్షల ఎకరాలను ఇప్పించిన ఘనత ఐలమ్మకు దక్కుతుందన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలు జరుపు కోవడం మనందరి అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ నారాయణ ఫకీరయ్య బాలస్వామి శ్రీనివాసులు రమేష్ పెద్దాపురం శ్రీను ఆగారం ప్రకాష్ బుచ్చిబాబు గౌడ్ వడ్డెర సంఘం నాయకులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

**భూమి కోసం పేదల విముక్తి**
**కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** భూమి కోసం భుక్తి, పేదల విముక్తి కోసం ,తెలంగాణ సాయుధ రైతాంగం కోసం, పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పలువురు కొనియాడారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం దొరలను గడ గడ లాంచి విముక్తి కోసం పోరాడిన సాయుధ పోరాట యోదురాలని పలువురు కొనియాడారు. అంతకు ముందు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజకుల సంఘం నాయకులు చెంగల్వ కృష్ణయ్య, విజయ్, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు కట్ట గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, స్థానిక రజక సంఘం నాయకులు మొగిలి తిరుపతయ్య, చెంగల్వ సత్తయ్య, మొగిలి సాయిబాబు, మాచర్ల సాయిబాబు, మాచర్ల చందు, గువ్వ లోని పల్లి మాజీ సర్పంచ్ రేవల్లి కాశన్న, చెంగల్వ సాయికుమార్, వివిధ పార్టీల నాయకులు కృష్ణ, శ్రీనివాసులు, సూరం రాజేందర్ రెడ్డి, తోళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు**

**ఇటిక్యాల సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు. వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బుధవారం రజక సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. మాజీ సర్పంచులు జోగుల రవి. మధు నాయుడు కలిసి వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి హమాలి సంఘం నాయకులతో కలిసి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఇదే సందర్భంగా మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆయా గ్రామాల రజక సంఘం నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం. ఆమె చేసిన పోరాటం మరచిపోలేనిదని మహిళా లోకానికి ఆదర్శవంతంగా చాకలి ఐలమ్మ నిలిచిందన్నారు. ఆ పోరాటంలో 4 వేల మంది అమరులయ్యారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని గుర్తు చేశారు..

**చాకలి ఐలమ్మకు ఘన నివాళి**

**తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం, మహబూబ్‌నగర్ జిల్లాకమిటీ**
**మహబూబ్‌నగర్ సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా టీపీయూఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లోని ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా అధ్యక్షుడు డా. ఉస్కెల్లా వెంకట్రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ డా.టంకరి శివ ప్రసాద్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీవల్లి పాల్గొన్నారు.



వడ్డేమాన్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకలు



ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు




ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీవల్లి



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



ఉప్పునుంతలలో.. నివాళులు అర్పిస్తున్న నాయకులు



నివాళులర్పించిన వెంకటస్వామి, హమాలి సంఘం నాయకులు

## ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా బెక్కరి అనితారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, చైర్ పర్సన్స్‌లు అనిత రెడ్డి నివాసంలో సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదేశానుసారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మార్కెట్ కమిటీల జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షురాలిగా బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా శివారెడ్డిని, హనుమంతు గద్వాల్ ను వైస్ ప్రెసిడెంట్‌గా, నాగర్ కర్నూల్ రమణారావును జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీగా హరి లింగం, నవాబ్‌పేట్ నుండి కోశాధికారిగా, రహమతుల్లా ఆత్మకూర్ ను కార్యదర్శిగా, అచ్చంపేట రజిత మల్లేష్ ను కార్యవర్గ సభ్యురాలుగా, బాలనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని రాజేశ్వర్ రెడ్డి, పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జి. ప్రమోదిని, మక్తల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధ, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, వనపర్తి రోడ్ మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ పాల్గొన్నారు. జిల్లా కమిటీ ఉమ్మడి జిల్లా కమిటీ ఏర్పాటు అయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, రాష్ట్ర ప్రతిష్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ సంజీవ్ ముదిరాజ్ , సేవాదళ్ నాయకులు వేణు కుమార్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజు, చెన్నయ్య, శ్రీనివాస్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనిత రెడ్డిని సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, నాయకులు

## 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు. బుధవారం తమ ఛాంబర్ లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా కక్షి దారులు సత్వర న్యాయం పొందవచ్చుని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు. సెప్టెంబర్ 13న శనివారం, గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా, సంతోషంగా జీవించాలని వారు కోరారు.

## నేడు సదగోడులో టీబి క్యాంప్

**ఉప్పునుంతల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** నేడు గురువారం మండలంలోని సదగోడు పల్లె దావఖాన పరిధిలో టిబి క్యాంపు నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రాథమిక వైద్య అధికారిణి డా. స్వప్న తెలిపారు. ఈ శిబిరానికి డిస్ట్రిక్ట్ టీబీ వాళ్లు హాజరై ఎక్స్‌రే, స్ఫుటం పరీక్షలు నిర్వహించబ డతాని తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియో గపర్చుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు.

## గిరిజన తాండ రోడ్లకు మహర్దశ

**బిజినేపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** మండలంలోని రహదారులు లేని గిరిజనతండాలకు ప్రభుత్వం బీటీ రోడ్లు మంజూరు చేసింది. గౌరారం దన్ సింగ్ తండా, చిన్న పీరు , కల్వకుంట ,మాన్య నాయక్ , షైన్ పల్లి తార్ సింగ్ తండా, వసురం తండా రోడ్లకు నిధులు మంజూరు కావడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి తండాలకు వెంటనే రోడ్లు వేయాలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాలెమ్మ హన్మనాయక్, గోవిందు నాయక్, మునీందర్, మాన్య నాయక్, వాల్య నాయక్ నాయక్, గిరిజన తండాల ప్రజలు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజానికి సేవ చేసే జర్నలిస్టుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- జర్నలిస్టులకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా ఓపి, ఔషధాల్లో 40 శాతం రాయితీ కల్పించాలి
- ప్రభుత్వ ఆస్పత్రిలో జర్నలిస్టుల వైద్య సేవలకు ప్రత్యేక పిఆర్‌ఓ ఏర్పాటు చేయాలి
- టియుడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షులు విజయకుమార్
- టియుడబ్ల్యూజే ఐజేయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న జర్నలిస్టు మిత్రులు, కుటుంబ సభ్యులు



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎస్పీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** సమాజానికి సేవ చేసే జర్నలిస్టులకు ఆరోగ్యం ఎంతోముఖ్యమని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్‌వర్కింగ్‌జర్నలిస్ట్ (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీనేత్ర సనత్ నగర్ వారి సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో బుధవారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ కుమార్ రావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్‌కుమార్, సురేష్‌కుమార్, జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతాయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఐజేయూ యూనియన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. అంతకుముందుయూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ జర్నలిస్టులందరికీ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ లను ఉపయోగించడానికి హెల్మెట్ లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

**జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి: ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

జర్నలిస్టులు ఆరోగ్యంపట్ల శ్రద్ధచూపాలని, శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. తాము కూడా పోలీస్ పోలీస్ సిబ్బందికి అమ్రాబాద్‌లో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ హెల్త్ క్యాంపులో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఎస్పీ తెలిపారు.

టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని, జర్నలిస్టులందరూ ఆరోగ్యంగా ఉంటూ సమాజానికి ఆరోగ్యకరమైన వార్తల అందించాలని సూచించారు. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నాగర్ కర్నూల్ లో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జర్నలిస్టులకు ప్రతి మూడు, నాలుగు మాసాలకు ఒకసారి వైద్య శిబిరాల ఏర్పాటుతోపాటు, క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరికీ హెల్మెట్లను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేని కోరారు.

జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, దాదాపుగా 400 మంది పాత్రికేయులు తమ కుటుంబాలతో హాజరయ్యి వైద్య శిబిరంలో సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో పాత్రికేయులకుఇలాంటి కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం జరిగిందని, అందుకు కృషి చేసిన రాష్ట్ర తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టుల ఓపి చికిత్సకు ప్రత్యేక పిఆర్‌ఓ ను ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి ఉచితం తోపాటు మెడికల్ షాపుల్లో ఔషధాలు, టెస్టులకు40శాతం రాయితీ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ను కోరారు. యశోద ఆసుపత్రి వైద్య బృందం వైద్యురాలు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ వృత్తి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ప్రతినిత్యం బీపీ షుగర్ వంటి టెస్టులను ఎప్పుడూ చేయించుకుంటూ ఉండాలని ఆమె సూచించారు. నేటి శిబిరానికి వచ్చిన జర్నలిస్టులకు వైద్యురాళ్ళు అంతకుముందు నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ టుడీ మరియు ఈసీజీ పరీక్ష శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఐజేయూ జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పి వెంకటస్వామి, కార్యదర్శి ప్రభాకర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కన్నయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం, నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, నాయకులు కందికొండ మోహన్, కొండ కింది మాధవరెడ్డి, హకిం కిషోర్, వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు సాయిబాబు, కల్వకుర్తి తాలూకా కార్యదర్శి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ మల్లేష్, శ్రీశైలం, జయప్రసాద్, డాక్టర్ సలీం, డాక్టర్ దిలీప్‌రెడ్డి, యశోద ఆసుపత్రి కో ఆర్డినేటర్ శ్రీధర్, రవీందర్‌రెడ్డి, శ్రీను బాబు, స్ఫూర్తి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు ఘన సన్మానం


ఎస్పీని సన్మానిస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

**నారాయణ పేట, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** నారాయణపేటలో జరిగిన వినాయక ఉత్సవాలు వినాయక నిమజ్జనం శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం అయిన సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను విశ్వహిందూ పరిషత్ ఉత్సవ సమితి తరపున సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ చందర్ గౌడ్ కార్యదర్శి మిర్చి వెంకటయ్య ఉత్సవసమితి లీగల్ అడ్వైజర్ నందు నామాజి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మురళి బట్టడ్, కార్యదర్శి ప్రవీణ్ కడదాస్, ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, బజరంగ్‌దళ్ ప్రముఖ వడ్లశ్రావణ్, గోరక్ష ప్రముఖ్ సందీప్, చక్రి, సైదప్ప పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కానిస్టేబుల్ జితేందర్



**బిజినపల్లి, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళ ఆపరేషన్ నిమిత్తం రక్తదానం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నాడు కానిస్టేబుల్ జితేందర్. తిరుమలాపురం చెందిన గర్భిణీ యాదమ్మ పురిటినొప్పులతో కాన్పు కోసం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి వచ్చింది. ఆపరేషన్ చేసేందుకు రక్తం తక్కువగా ఉండడంతో యాదమ్మ భర్త విష్ణు కోరడంతో వెంటనే స్పందించిన కానిస్టేబుల్ జితేందర్ రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. గత ఆగస్టు నెలలో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి శభాష్ అనిపించుకున్న కానిస్టేబుల్ జితేందర్ మానవత్వం చాటి మరోసారి ప్రజల మన్నలను పొందాడు.

## గ్రామ పాలన అధికారులను నియమించిన ప్రభుత్వం

### ఎనిమిది క్లస్టర్లకు 8 మంది జీపీఓలను నియమించిన ప్రభుత్వం

**కృష్ణ, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి రెవెన్యూ క్లస్టర్లకు ఒక్క జీపీఓలను నియమించింది. అందులో భాగంగా జిల్లా నుంచి మండలానికి ఎనిమిది క్లస్టర్లకు సంబంధించిన 8 మంది జీపీవోలు బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ జి శ్రీనివాసకు జాయినింగ్ లెటర్ ఇచ్చి కార్యాలయంలో జాయినింగ్ అయ్యారు. ఇక నుంచి జిపిఓలు గ్రామ రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా మారనున్నారు. భూభారతి చట్టంలో భాగంగాప్రతి రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ లో వీరు సహాయకారిగా మారనున్నారు. గ్రామంలో సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై విచారణ, ప్రభుత్వ ప్రైవేటు భూములు, సర్వే నంబర్లు, చెరువులు కుంటలు, శిఖం భూములతో పాటు పరిపాలన వ్యవహారాలన్నీ వీరే చూసుకుంటారని, జీపీఓ గా నియమితులైన ప్రతి ఒక్కరూ తమ విధులకు సమయానికి హాజరై ప్రభుత్వ సంక్షేమపథకాలు అర్హులైన వారికే చేకూరేవిధంగా విధులు నిర్వహించాలని తాసిల్దార్ సూచించారు.

## విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ముందస్తు చర్యలు



పిచికారి చేస్తున్న పంచాయతీ సిబ్బంది

**ఊట్కూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం పరిసరాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో నివారణ చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వసతి గృహంలో ఉండే విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ముందస్తు చర్యలు అవసరమని పంచాయతీ సిబ్బంది పేర్కొన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ మా వసతి గృహం వద్ద పిచికారీ చేయడం వల్ల మాకు ఎంతో ఉపశమనం కలిగింది. ఆరోగ్య సమస్యలు రాకుండా ఇలాంటి చర్యలు తరచుగా ఉండాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు కూడా అభినందిస్తూ, గ్రామంలో ప్రతివీధి, ప్రతి పాఠశాల వద్ద ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## జీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ

**నవాబుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** దాదాపు 12 నెలలుగా వృద్ధులకు అనాధలకు జెకె ట్రస్ట్ అండగా నిలుస్తూ ప్రత్యేక దినాలలోవారికి చేదోడు వాదోడుగా పండగ సరుకులు ఇస్తూ నవాబుపేట మండల కేంద్రంలో ఆదర్శంగా నిలుస్తున్న జెకె ట్రస్టును వృద్ధులు నవాబుపేట ప్రజలు వారు చేసే సేవలను ప్రశంసిస్తున్నారు. బుధవారం జీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దాదాపు 224 మందికి వంద రూపాయల చొప్పున 12వ నెలకూడా జీకే ట్రస్ట్ సభ్యుల సమక్షంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీకే ట్రస్ట్ చైర్మన్లు ట్రస్ట్ సభ్యులు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఐక్యమత్యం స్నేహ నిరతికి మహమ్మద్ ప్రవక్త నిదర్శనమని కల్వకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అల్విజాన్ మస్జిద్‌లో ముస్లీం యువకులు ప్రత్యేకమైన ప్రార్ధనలు నిర్వహించి పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పురస్కరించుకొని ఆవాస్ కమిటీ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న 63 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకను పురస్కరించుకొని అల్విజాన్ మస్జిద్ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా సమాజానికి అండగా నిలవాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ అనునిత్యం నిర్వాహకులకు తోడ్పాటునందిస్తుందని ఆయన తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 5000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తాహేర్‌అలీ, అఖిల్, మహమూద్, రఫీ, బురాన్, గౌస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి, కృష్ణదేవ, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆవాస్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం, నాయకులు మక్బూల్, ఇంతియాజ్ ఖాన్, అంజద్ ఖాన్, ఖాదర్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్పీ


విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎస్పీ


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవి, ఉన్నతస్థాయికి ఎదగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం రోజు వనపర్తి జిల్లా చిట్యాల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో వనపర్తి జిల్లా ఎస్పీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తనపై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంవత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సుందయ్య, రవి, సురేందర్, స్వామి, విద్యార్థులు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యా సంస్థలో ఒక విద్యార్థి కమిటి ఏర్పాటు చేయాలి

**ప్రతి విద్యా సంస్థకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి**

**వారంలో ఒకసారి ఖచ్చితంగా తనిఖీ చేసే విధంగా ఉత్తర్వులు**


అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుకునే పిల్లలకు ప్రిన్సిపాల్ లు అండగా ఉండి చదువు పట్ల ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని అందరూ సంక్షేమ శాఖల అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లు, వసతి గృహం వార్డెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కేజీబివిలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యా సంస్థలో ఒక విద్యార్థి కమిటి ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి సంస్థలో ఒక ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలని దానికి తెరిచే తాళం ప్రత్యేక అధికారివద్ద మాత్రమే ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు సమస్యలు ఉంటే పేరు రాయకుండానే లెటర్ రాసి ఫిర్యాదు పెట్టెలో వేసే విధంగా విద్యార్థులకు సూచించాలన్నారు. ప్రతి విద్యా సంస్థకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ వారంలో ఒకసారి ఖచ్చితంగా తనిఖీ చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను మాత్రం జటిలం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులతో సైతం పేరెంట్స్ కమిటి మీటింగ్ ఏర్పాటు.చేయాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, పరిసరాలను శుభ్రంగాఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు క్రీడలు ఆడించి వారిని క్రీడల పట్ల ప్రోత్సహించాల్సింది గా సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. జిల్లా విద్యా అధికారి ఘనీ, అందరూ ఎస్‌ఓలు, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వెల్దండ, సెప్టెంబర్10 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వెల్దండ మండలం చెర్కూర్ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్ అన్నారు. చెర్కూర్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేసిన నూతన సీసీ రోడ్డు పనులను రాజశేఖర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో చంద్రమోళి, బ్రహ్మం, అలీ, చంద్రయ్య, మల్లయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఓటర్ డ్రాఫ్ట్ విడుదల

**వెల్దండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 2025 సంవత్సరానికి గాను ఎంపీటీసీలు, జెడ్పిటిసిల ఫైనల్ ఓటర్ డ్రాఫ్ టును ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ తుమ్మల రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటర్ డ్రాఫ్ట్‌ను మార్పులు చేర్పులు చేసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై ఏమైనా అభ్యంతరాల గురించి తెలుసుకొని చివరగా ఓటర్ లిస్టును విడుదల చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిని కలిసిన సంగాల అయ్యపురెడ్డి

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పాలమూరు బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన తర్వాత మొదటిసారిగా పాలమూర్ కు వచ్చిన బండారి శాంతి కుమార్ ని గద్వాల నియోజకవర్గ బీజేపీ నాయకులు సంగాల అయ్యపు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యపు రెడ్డితో శాంతి కుమార్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరిని సమన్వయంతో కలుపుకోని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణకాంత్, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిలకు ఘన సన్మానం

**ఊట్కూర్, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** ఊట్కూరు మండలంలోని పెద్దజెట్రం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశంలో సిఆర్పిలు రాజశేఖర్‌గౌడ్, భీమన్న, మహేష్ లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, గోపాల్, గుర్నాథ్ తదితరులు మాట్లాడుతూ సిఆర్పిలు విద్యావ్యవస్థలో అధికారులకు, పాఠశాలలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారు. మండలంలోని పాఠశాలల రిపోర్టులను సకాలంలో వనరుల కేంద్రానికి అందించడం, అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయులు సెలవులో ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులుగా బోధించడం వంటి విధులను సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ బలోపేతానికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది" అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాములు, రాంచంద్రయ్య, సత్యకళా వతి, పద్మావతి, బన్నేష్, శశిధర్, గోవర్ధన్, ధనుంజయ, కిరణ్, సత్యపాల్, పృథ్వీ రాజ్, రమేష్, శ్రీవిద్య, కావ్య, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలలో చెస్ బోర్డ్స్ పంపిణీ

**ఊట్కూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** పాలమూరు యన్ఆర్ఐ ఫోరం చెస్ నెట్‌వర్క్ టీమ్ ఆధ్వర్యంలో ఊట్కూర్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెస్ బోర్డ్స్ పంపిణీ కార్యక్రమం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి యన్.ఆర్.ఐ రవిప్రకాష్ మైయిరెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్‌ఫార్మర్ శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

## ఫోన్ హ్యాక్ చేసి మూడు లక్షలు కొట్టేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**పెబ్బేరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీ వినాయకనగర్ కాలనీకి చెందిన వాకిటి వెంకటేష్ సెప్టెంబర్5 తారీఖున మధ్యాహ్నం సమయంలోతన మొబైల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి తన అకౌంట్ నుంచి మూడు లక్షల రూపాయలు ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిందని పెబ్బేర్ ఎస్సై యుగంధర్‌రెడ్డి తెలియజేశారు.

**ప్రేమ పేరుతో మోసగించిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు...**

పెబ్బేరు మండలానికి చెందిన అబ్బాయి 21 సంవత్సరాలు, 17 సంవత్సరాలఅమ్మాయితో ప్రేమ పేరుతో మోసగించాడని ప్రస్తుతం అమ్మాయికి గర్భవతిగా ఉన్నందుకు అమ్మాయి తరఫు వాళ్ళు కేసు పెట్టగా అబ్బాయి పై ఫోక్సో కేసు నమోదు చేశామని పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలియజేశారు.

## నేడు మిషన్ భగీరథ తాగునీటి నిలిపివేత

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** మన్యంకొండ నీటి సుధీకరణ ప్రాంతం నుండి సరఫరా అయ్యే మిషన్ భగీరథ తాగునీరు 36 గంటల నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రీన్ డివిజన్ మహబూబ్‌నగర్ కార్యనిర్వాహక అభయంత డి. శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది 11092025 ఉదయం 8:00 గంటల నుండి 12092025 రాత్రి 8:00 గంటల వరకు మొత్తం 36 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. క్రిస్టియన్‌పల్లీ, మహబూబ్‌నగర్ దగ్గర 1200ఎంఎం పైపులైన్ ఎన్ హెచ్ రోడ్డు విస్తరణలో భాగంగా మార్చడం జరుగుతుంది. అందు వలన ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. ఈ కారణంగా మహబూబ్ నగర్ పురపలకకు పాక్షికంగా, మన్యంకొండ నీటి శుద్ధకరణ ప్లాంట్ నుండి వెళ్లే మహబూబ్‌గర్, నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయణపేట, మక్తల్ దేవరకద్ర ప్రజలకు పూర్తి గా నీటి సరఫరాలో అంతరాయము కలుగుతుందని అన్నారు. కావున ప్రజలందరూ సహకరించాలన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నవాబుపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. నవాబుపేట మండలంకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ స్కూల్లో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా లోకి రేవు ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, కూచూరు ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, కారుకొండ ఉపాధ్యాయులు కృష్ణ కుమార్‌లను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దశరథనాయక్ ఉపాధ్యాయ బృందం సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని ఎంఈఓ నాగ్య నాయక్ అన్నారు. ఉత్తమ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులనుఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

